# స్థానిక స్వపరిపాలన

1. ప్రజాస్వామిక వికేంద్రీకరణ అంటే?
ఎ) ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం
బి) అధికారాన్ని ప్రతి ఒక్కరికి అప్పగించడం
సి) అధికారాన్ని వివిధ స్థాయిల్లో పంచడం
డి) ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పోటీ పడేలా ప్రోత్సహించడం

2. బ్రిటిష్ పాలనలో ఉన్న ఇండియాలో స్థానిక సంస్థలను బలోపేతం చేసినవాడు?
ఎ) కర్జన్ బి) మౌంట్‌బాటన్
సి) విలియంబెంటింక్ డి) రిప్పన్

3. గ్రామ పంచాయితీ ఏర్పాటు గురించి తెలుపుతున్న మన రాజ్యాంగ ప్రకరణ?
ఎ) 40వ ప్రకరణ బి) 42వ ప్రకరణ
సి) 44వ ప్రకరణ డి) 45వ ప్రకరణ

4. జిల్లా పరిషత్ సమావేశాలకు శాశ్వత ఆహ్వానితులు కానివారు? (టెట్ జూలై 2011)
ఎ) జిల్లా కలెక్టర్ బి) మండల పరిషత్ అధ్యక్షులు అందరూ
సి) జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డి) జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు

5. మన రాష్ట్రంలో మూడంచెల పంచాయతీరాజ్ విధానాన్ని ఏ కమిటీ సూచన మేరకు ప్రవేశపెట్టారు?
ఎ) అశోక్ మెహతా కమిటీ బి) బల్వంతరాయ్ మెహతా కమిటీ
సి) సర్కారియా కమిటీ డి) కొఠారి కమిటీ

6. ఏ చట్టం ప్రకారం ప్రస్తుత స్థానిక స్వపరిపాలన వ్యవస్థ అమల్లో ఉంది?
ఎ) పంచాయితీరాజ్ చట్టం, 1994 బి) పంచాయతీరాజ్ చట్టం, 1986
సి) స్థానిక స్వపరిపాలన చట్టం, 1959 డి) స్థానిక సంస్థల చట్టం, 1957

7. మొట్టమొదట పంచాయతీరాజ్ వ్యవస్థను అమలుపరిచిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) రాజస్థాన్
సి) పంజాబ్ డి) కర్ణాటక

8. 'గ్రామసభ' సభ్యులు
ఎ) గ్రామంలోని ఓటర్లు బి) గ్రామ పంచాయతీ సభ్యులు
సి) గ్రామ సర్పంచ్ డి) పైవన్నీ

9. గ్రామపంచాయతీ సభ్యత్వానికి కావాల్సిన కనీస వయసు?
ఎ) 18 సం॥లు బి) 21 సం॥లు

సి) 25 సం॥లు
డి) 19 సం॥లు

10. కింది వారిలో ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడినవారు?
ఎ) జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు
బి) మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు
సి) గ్రామ సర్పంచ్
డి) పైవన్నీ

11. మున్సిపల్ కార్పోరేషన్ అధినేత?
ఎ) మేయర్
బి) కార్పొరేటర్
సి) చైర్మన్
డి) కౌన్సిలర్

12. సర్పంచ్‌ను ఎవరు ఎన్నుకుంటారు?
ఎ) గ్రామస్తులు
బి) గ్రామ పంచాయితీ సభ్యులు
సి) గ్రామ సభ
డి) పైవన్నీ

13. ప్రస్తుతం మన రాష్ట్రంలో అమల్లో ఉన్న స్థానిక స్వపరిపాలన వ్యవస్థలు?
ఎ) గ్రామ పంచాయితీ, పంచాయితీ సమితి, జిల్లా ప్రజాపరిషత్
బి) గ్రామ పంచాయితీ, మండల పరిషత్, జిల్లా పరిషత్
సి) గ్రామ పంచాయితీ, మండల ప్రజా పరిషత్, జిల్లా పరిషత్
డి) గ్రామ పంచాయితీ, మండల ప్రజా పరిషత్, జిల్లా పంచాయితీ అధికారి

14. మండల పరిషత్ సమావేశాలలో పాల్గొనే అధికారం ఉండి కూడా ఓటు హక్కు లేని వారు ఎవరు?
ఎ) ఎంపీటీసీ సభ్యుడు
బి) గ్రామ పంచాయితీ సర్పంచులు
సి) కో-ఆప్ట్ చేయబడిన సభ్యులు
డి) ఆ మండలానికి చెందిన శాసనసభ్యులు

15. సెకండరీ పాఠశాలలను ఏర్పాటు చేసి నిర్వహించే అధికారం కలవారు?
ఎ) జిల్లా ప్రజాపరిషత్
బి) మండల ప్రజాపరిషత్
సి) గ్రామ పంచాయితీ
డి) జిల్లా పంచాయితీ అధికారి

16. ఎన్నవ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామపంచాయితీ వ్యవస్థకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు?
ఎ) 72వ
బి) 73వ
సి) 74
డి) 75వ

17. కింది వాటిలో గ్రామ సర్పంచ్ విధి కానిది?
ఎ) ఉపసర్పంచ్ ఎన్నిక కోసం ఏర్పాట్లు చేయడం
బి) పంచాయితీ సభ్యుల అనర్హతలను జిల్లా పంచాయితీ అధికారి దృష్టికి తేవడం
సి) గ్రామ పంచాయితీ నిర్ణయాలు అమలుపరచడం
డి) పైవేవీ కావు

18. మన రాష్ట్రంలో మండల పరిషత్ వ్యవస్థను ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
ఎ) 1983
బి) 1984

సి) 1986 డి) 1993

19. పురపాలక సంస్థ చైర్మన్‌ను ఎవరు ఎన్నుకుంటారు?

ఎ) పట్టణ ప్రజలచే ప్రత్యక్షంగా బి) వార్డు సభ్యులు

సి) కౌన్సిలర్స్ డి) కార్పొరేటర్స్

20. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఎన్ని మండలాలు ఉన్నాయి?

ఎ) 1104 బి) 1028

సి) 1134 డి) 1128

## సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1) సి | 2) డి | 3) ఎ | 4) సి | 5) బి | 6) ఎ | 7) బి | 8) డి | 9) బి |
| 10) సి | 11) ఎ | 12) సి | 13) డి | 14) బి | 15) ఎ | 16) బి | 17) డి | 18) సి |
| 19) సి | 20) డి | | | | | | | |

SAKSHI